W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

10-4-2025

భద్రాద్రి కొత్తగూడెం



10

## మాదిగల హక్కుల కోసం రాజీలేని పోరు

### చొప్పదండి దుర్గా ప్రసాద్

సింగరేణి వ్యాప్తంగా జాతీయ సంఘాల నుండి బీసీ సంఘాల వరకు మరియు ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ల వరకు సంపూర్ణ మద్దతుతో పాటు అపూర్వ సంఘీభావం సింగరేణి వ్యాప్తంగా తమ అసోసియేషన్ కు లభిస్తున్నాయని సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గ ప్రసాద్ అన్నారు.



05

## రూ. 41.50 లక్షల గంజాయి ధ్వంసం

### ఐదు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 32 కేసులకు సంబంధించిన మత్తుపదార్థాల కాల్చివేత

ఖమ్మం జిల్లాలో నిషేధిత మత్తుపదార్థాలపై ఎక్సైజ్ శాఖ కఠినంగా వ్యవహరిస్తోంది. ఇటీవల జిల్లాలోని ఐదు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 83 కిలోల గంజాయిని బుధవారం నాడు అధికారుల సమక్షంలో ధ్వంసం చేశారు.ఈ కాల్చివేత ఖమ్మం, ఖమ్మం-2, సత్తుపల్లి, మధిర, నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 32 కేసులకు సంబంధించిన మత్తుపదార్థాలపై జరిగింది.




05

# 6 ఇళ్లలో వరుస చోరీలు

- మంకి కాప్స్‌తో ముగ్గురు వ్యక్తులు
- సింగరేణి క్వార్టర్స్ చోరీ....
- సుమారు రూ.51.80 లక్షల మేర సొత్తు మాయం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసిపి రఘు

ఏకకాలంలో ఆరు ఇళ్లలో చోరీ జరిగిన సంఘటన బుధవారం పట్టణంలో కలకలం రేపింది. మంగళవారం అర్ధరాత్రి సింగరేణి క్వార్టర్స్ (పి వి ఎన్ రావు సెంటినరీ కాలనీ) కాంపౌండ్ వాల్ వెనుక నుంచి దూకి లోనికి ప్రవేశించిన ముగ్గురు వ్యక్తులు ముఖం కనిపించకుండా మంకీ క్యాప్ లు ధరించి వరుసగా 6 ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. క్వార్టర్స్ లో  నివాసం ఉండే వారి ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు బుధవారం సంఘటనా స్థలానికి చేరుకుని సిసి కెమెరాలు పరిశీలించారు. ఏసిపి ఏ రఘు తో పాటు ఖమ్మం నుంచి క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్ ను రప్పించి చోరీకి పాల్పడిన హంతకుల వేలిముద్రలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తాళం వేసి ఉన్న 6 ఇళ్లను టార్గెట్ చేసుకొని తాళాలు పగలగొట్టి లోపలకు ప్రవేశించి భారీ చోరీకి పాల్పడ్డారు.

సత్తుపల్లి – మహా







06

## ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించడమే ప్రభుత్వం లక్ష్యం

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం,మహాబీ మండలం ఆనందపురం గ్రామంలోని ఆరవ నెంబర్ రేషన్  షాప్ నందు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.

FOLLOW: @ANNTELUGU
10-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ప్రజలతో కలిసి మెలగడమే ప్రజాప్రభుత్వం ధ్యేయం

**ప్రజలతో కలిసి మెలగడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.పేదవారి కళ్ళల్లో ఆనందం నిలిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి రెండువందల యూనిట్లు,గ్యాస్ సబ్సిడీ ,ఇందిరమ్మ ఇండ్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కిందని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.**

**మణుగూరు, మహా:** మండల పరిధిలోని పగిడేరు గ్రామంలోని కుంజా ఎర్రయ్య అనే ఓ నిరుపేద లబ్ధిదారుని ఇంట్లో బుధవారం పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సన్నబియ్యం తో భోజనం చేశారు. ప్రభుత్వం కొలువుదీరిన అతితక్కువకాలంలోనే అద్భుతరీతిలో ప్రజాభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజాధారణ పొందుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజాప్రభుత్వం చేస్తున్న కృషిపట్ల లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడం సంతోషాన్నిచ్చిం దన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించాలి



**మణుగూరు, మహా:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కొండాపురం గనిని సింగరేణి డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్)కె.వెంకటేశ్వర్లు బుధవారం సందర్శించారు. జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, జిఎం(సేఫ్టీ) తివారీలతో కలసి కొండాపురం గని యందు కంటిన్యూయస్ మైనర్ యంత్రం ద్వారా జరుగు బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను సంబందిత అధికారులు మరియు కాంట్రాక్ట్ యాజమాన్యం వారితో చర్చించారు. అనంతరం కొండాపురం భూగర్భ గని అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ.... కేపియూజి గని వద్ద గల బంకర్ ను మరియు మ్యాన్ రైడింగ్ సిస్టమ్ ద్వారా కొండాపురం గనిలోకి సందర్శించి మైన్ జియోలాజికల్ కండిషన్స్, సేఫ్టీ, తదితర అంశాల పై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. మణుగూరు ఏరియాలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు వెంటనే రూపొందించుకోవాలన్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తి స్థాయిలో రక్షణ పాటిస్తూ 2024-25 వార్షిక లక్ష్యమైన 115 లక్షల టన్నుల నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేస్తూ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు మరియు ఓబి లక్ష్యాలను సమిష్టికృషితో సాధించాలని సూచించారు. అందుకు గాను పని గంటలు పెంచుకొని, మ్యాన్ పవర్, యాంత్రిక శక్తిని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ఏరియా నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్ కు ఇతర పరిశ్రమల వినియోగదారులకు నిరాటంకంగా నాణ్యమైన బొగ్గు సరఫరా జరిగేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు,కొండాపురం ప్రాజెక్ట్ అధికారి పి వీరభద్ర రావు ,ఎస్ఓ టు జిఎం డి. శ్యామ్ సుందర్ , ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, డిజిఎం(ఐఈ) కే వెంకట్ రావు , ఏరియా రక్షణ అధికారి వెంకటరామరావు, మేనేజర్ కేపియూజి పి. నరసింహ రావు , మేనేజర్ ఓసి-2 సురేశ్,ఎస్ఎంఎస్ ప్లాంట్ బాధ్యులు సివి రెడ్డి, సర్వే అధికారులు, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్, సీఎం ఓఎంఐ ప్రతినిధి కృష్ణ మూర్తి, ఏరియా సెక్యూరిటీ అధికారి కట్ట శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బీజేపీ నేతలు



**కల్లూరు, ఏప్రిల్ 9:మహా:** ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, కల్లూరు మండల బీజేపీ అధ్యక్షుడు గూమ్మ రామకృష్ణల ఆధ్వర్యంలో కల్లూరు మండలం పేరువంచ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అక్కడకు వచ్చిన రైతులతో ప్రత్యక్షంగా ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసే గన్ని సంచులు అందరికీ సమయానికి అందుతున్నాయా? మిల్లర్ల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా? వంటి అంశాలపై వివరాలు సేకరించారు. అంతేకాక, నిన్న రాత్రి విరుచుకుపడిన గాలి, వానల కారణంగా తడిసిన ధాన్యం పరిస్థితిని పరిశీలించి రైతుల ఆందోళనలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు వ్యక్తపరిచిన సమస్యలు విని స్పందించిన నంబూరి రామలింగేశ్వరరావు, “మీ సమస్యలను జిల్లా కలెక్టర్ గారితో ప్రత్యక్షంగా చర్చించి పరిష్కారం కోసం కృషి చేస్తాను” అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఆనందగి నరసింహారావు, ఎస్సీ మోర్చా నాయకుడు కల్లేపల్లి భీమరాజు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మండవ వెంకటరామిరెడ్డి, గుండపునేని అనిల్ కుమార్, నాగేశ్వరరావుతో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జిపై లైటింగ్ ఏర్పాటు చేయాలంటూ ఎంపీకి వినతిపత్రం



**బోనకల్,మహా :** మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిపై లైటింగ్ లేకపోవడంతో పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురై తీవ్ర గాయాల పాలయ్యారు, మరి కొంతమంది ప్రాణాలు అర్పించారు, ఇప్పటికీ వాహనదారులు రాత్రివేళ బ్రిడ్జిపై ప్రయాణం చేయాలంటే ప్రాణం అరి చేతిలో పెట్టుకొని సాగిస్తున్నారు. ఇదే విషయమై మంగళవారం ఖమ్మం జిల్లాకు వచ్చిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డికి మండల కేంద్రంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పై లైట ింగ్ ఏర్పాటు చేయాలని బోనకల్ మండలానికి చెందిన టెలిఫోన్ అడ్వాజరీ కమిటీ మెంబెర్ ఉమ్మినేని కృష్ణ బోనకల్ మండల ప్రజల తరుపున ఎంపీకి వినతి పత్రం అందించారు.

## మాధారంలో మా ఇంటి మణిదీపం

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం మాధారంలో జిల్లాకలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ ఆదేశాలతో మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మాధారంలో జీ.స్రవంతి%-%ఉపేందర్ దంపతులకు ఆడ పుట్టటంతో ఆకుటుంబాన్ని సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్ కే.నవీన్‌బాబు, ఎంపీడీవో జీ.సురేందర్‌లు దంపతులను శాలువతో సన్మానించి స్వీటు, ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్ల పట్ల వివక్షలేకుండా ప్రభుత్వ కల్పించిన సౌకర్యాలతో ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని కోరారు. ఈకార్యక్రమంలో జీపీ కార్యదర్శి విజయ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవేంద్రమ్మ, వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పు తీర్చమంటే దాడి చేశారు



**కారేపల్లి, మహా:** బావమర్ధుల అవసరాలకు ఇచ్చిన అప్పును తీర్చమని కోరితే తనపై దాడి పాల్పడ్డారని బాధితుడు భూక్యా ల్బూర్ బుధవారం కారేపల్లిలో విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేశాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వరావుపేట రేంజ్ పరిధిలో ఎఫ్‌బీవో పని చేస్తున్నానని తెలిపారు. తాను ఉద్యోగ రీత్య శిక్షణకు వెళ్ళినప్పుడు నా భార్యను కారేపల్లి మండలం ఫైల్‌తండాలోని అమె పుట్టింటింటి పంపినట్లు తెలిపారు. ఆసమయంలో తన బావమర్ధులు అజ్మీర సతీష్, అజ్మీర రాజేశ్‌లకు అవసరాలకు రూ.లక్ష అప్పుగా తీసుకున్నారని దానికి సంబంధించి ప్రాంసరీ నోటు సైతం రాసిచ్చారని తెలిపారు. అప్పుపైకంలో రూ.80 వేలు తిరిగిఇచ్చిన బావమర్ధులు మిగతా పైకం ఇవ్వకుండా దాటవేస్తున్నారని తెలిపారు. దీనిపై ఈనెల 8వతేదిన ఫైల్ తండాకు వెళ్లిన తనపై అజ్మీర రాజేశ్, అజ్మీర సతీష్, అజ్మీర లక్ష్మి, అజ్మీర సంధ్యలతోపాటు మరో ఇద్దరు కలిసి దాడి చేసి గాయపర్చినట్లు వాపోయాడు. దీనిపై కారేపల్లి పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. గాడి పాల్పడిన వారిపై పోలీసులు కఠినంగా శిక్షించాలని కోరాడు.

## బీజేపీ క్రియాశీల సభ్యుల సమావేశం



**చర్ల,మహా:** భారతీయ జనతా పార్టీ చర్ల మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు నూప రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భద్రాద్రి జిల్లా జనరల్ సెక్రటరీ పసుమర్తి సతీష్ మాట్లాడుతూ చలోగావ్ అభియాన్ బస్తి చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు. మండల క్రియాశీల సభ్యులు తప్పకుండా పర్యటించాలని కోరారు. మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించాలని కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు ఇర్ప సుబ్బారావు, సీనియర్ నాయకులు శ్రీనివాస చారి, బందా మధు, బత్తుల వెంకటేశ్వర్లు, విశ్వనాథం, ముత్తారపు రాత్తయ్య, మల్లెల ప్రశాంత్, గోపాల సాయి ,కుప్ప మాధవరావు, కూరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చర్ల, మహా:** మండల పరిధిలోని సత్యనారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని కుదునూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి ఎస్.లావణ్య సత్యనారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పాలకవర్గ సభ్యులు పి.సీతాపతిరాజు , టి.గోపాలరావు, బి.బిక్షం, ఐ.వాణి సంఘ సభ్యులు శేషగిరిరావు, సత్యనారాయణ, జోగారావు, విజయ భాస్కరరెడ్డి, విష్ణుమూర్తి, సూరిబాబు, శేఖర్, రామకృష్ణ గారు గ్రామ రైతులు,మరియు సంఘ సిబ్బంది. యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారంగా ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అమ్ముకోవాలని తెలియజేశారు. క్వింటాకు లావు ధాన్యం రూ,2300 లు కాగా సన్న ధాన్యానికి రూ, 2320 లు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలియజేశారు.అంతే కాకుండా సన్న రకం ధాన్యానికి రూ, 500 ల బోనస్ వస్తుందని తెలియజేశారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యాన్ని శుద్ధి చేసి తదుపరి ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి



**వైరా - మహా:** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాజ్యాంగ స్ఫూర్తితో ఎప్రిల్ 11 నుంచి 14 వరకు వాడవాడలా అంబేద్కర్ జయంతి నిర్వహించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. పార్టీ పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశం బొంతు సమత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్ ధర లీటరుకు 2 రూపాయలు పెంచడం వలన పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్రంగా భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరలు పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల మోహనరావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, గుమ్మా నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, శాఖా కార్యదర్శులు సంక్రాంతి పురుషోత్తమరావు, దామా వెంకటేశ్వరరావు, కంసాని మల్లికాంబ, ఓర్పు సీతారాములు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయలి

## ఖమ్మం కలెక్టరేట్ ముందు రైతుల ధర్నా

### రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ఖమ్మం - మహా:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతాంగానికి ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ, రైతుబరోసా, సమగ్రవంటలబీమా పథకం లాంటి హామీలను తక్షణం సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఇచ్చిన రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా బుధవారం ఖమ్మం కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టరు రైతుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. తొలుత వి.వెంకటాయపాలెం గ్రామం వద్ద నుంచి ప్రదర్శనగా రైతులు బయలుదేరి కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించి రూ.2 లక్షల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలని రైతు బరోసా తక్షణం అందరికీ ఇచ్చి సమగ్రవంటల బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని, మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణం ప్రారంభించి కొనుగోలు చేయాలని, వర్షాలు, వడగండ్లకు పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని, మిర్చికి రూ.25 వేలుకనీసం మద్దతు ధర ఇవ్వాలని నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున రైతులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్పార్టీ ఎన్నికలకు ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలు సంపూర్ణంగా అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నదని, రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి సుమారు 45 వేల కోట్లు అవసరముండగా ప్రభుత్వం రూ.31వేల కోట్లు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఇప్పటి వరకు 20,600 కోట్లు మాత్రమే మాఫీచేసిందని, 2 లక్షలకు పైన రుణముంటే పై మొత్తాన్ని రైతులు చెల్లిస్తే 2 లక్షలు ప్రభుత్వం బ్యాంకుల్లో జమచేస్తుందని ప్రకటించి, జి.ఓ.నెం.567లో కూడా స్పష్టంగా పేర్కొన్నదని ఇప్పుడు 2 లక్షల పైన ఉన్నవారికి రుణమాఫీ చేయకుండా రుణమాఫీ పూర్తి అయిందని ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావులు మాట్లాడుతూ రుణమాఫీ, రైతు బరోసాల సంపూర్ణంగా అమలు చేయక పోవడం వలన ప్రభుత్వం పట్ల రైతుల్లో అసంతృప్తి నెలకొన్నదని గత ప్రభుత్వం కూడా రైతాంగం పట్ల చిన్న చూపు చూసిన కారణంగానే రుణ మాఫీ విషయంలో కూడా గత ప్రభుత్వం వ్యవహరించిన తీరు వలన అ ప్రభుత్వానికి రైతు గుణపాఠం చెప్పారని రైతుల అసంతృప్తి ఆగ్రహంగా మారక ముందే ఇచ్చిన హామీ మేరకు, రుణమాఫీ, రైతు బరోసా సంపూర్ణంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు కూచిపుడి రవి, ఏపూరి రవీంద్రబాబు, జక్కుల రామారావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, భాగం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా తెప్పోత్సవం

## నేడు ఊంజల్ సేవ

**మహా, భద్రాచలం:** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామి వారికి పవిత్ర గౌతమి నదిలో తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు స్వామి వారిని ప్రధాన ఆలయం నుండి మేళతాళాలు, మంగళ వాయుధ్యాలు, వేదమంత్రాలు, భక్తుల జయ జయ ద్వానాల నడుమ గోదావరి పవిత్ర నది వద్దకు చేరుకున్నారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన పడవ పై వేంచేపు చేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి నదిలో విహారింపజేశారు. తెప్పోత్సవం అనంతరం ఆలయానికి చేరుకున్న స్వామి వారికి రాజవీధిలో అశ్వ వాహన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ ఉత్సవం అయిన చూరోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో 9 వ రోజు గురువారం స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించనున్నారు. సాయంత్రం 7 గంటలకు స్వర్ణ ఊయాలనందు ఆయా అధిదేవతలను ఆర్చించి,బలి ప్రధానము చేసి,స్వామి వారిని ఊయలలో వేంచేపు చేసి డోలోత్సవం నిర్వహిస్తారు. అనంతరం తిరువీధి సేవ జరుగుతుంది.



## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 09 (మహా):** మండల పరిధిలో వినోబా నగర్ గ్రామంలో మొక్కజొన్న పంట సాగు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, మొక్కజొన్న విత్తనాల కంపెనీ యాజమాన్యం ఏజెంట్ల పైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. రైతులతో కలిసి స్థానిక సొసైటీ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో అనేక మంది రైతులు వివిధ కంపెనీలకు చెందిన ఆడ మగ మొక్కజొన్న పంటలను సాగు చేశారని, విత్తనాలు వేసే సమయంలో కంపెనీలు ఏజెంట్లు రైతులకు మాయమాటలు చెప్పి మేమే పంటను కొనుగోలు చేస్తామని హామీలు ఇచ్చి నేడు పంట దిగుబడి సరిగా రాలేదని సాకుతో మొక్కజొన్న పంటను ఇరిపించకుండా కంపెనీలు ఏజెంట్ పట్టించుకోకుండా తిరుగుతున్నారని దీంతో పంటను సాగు చేస్తున్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గోపాలరావు బానోత్ ధర్మ రైతులు పాల్గొన్నారు



## ఆడపిల్ల పుట్టడం అదృష్టంగా భావించాలి

**బోనకల్, మహా:** మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ,ఐసిడిఎస్ ఆధ్వరంలో మండల వైద్య అధికారి వేముల స్రవంతి అధ్యక్షతన బోనకల్ గ్రామంలో భూక్య శిరీష బాలకృష్ణ దంపతుల కుమార్తె భూక్యా జస్మిత శ్రీకి బుధవారం ఘన సన్మానం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ రురావత్ రమాదేవి, మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు నాయనమ్మకి,అమ్మమ్మ–తాతయ్యలను శిరీష బాలకృష్ణ దంపతులను శాలువాలతో సన్మానం చేసి, స్వీట్స్ పండ్లు,కలెక్టర్ ద్వారా ప్రశంసింపబడిన ప్రశంసా పత్రం,వారికి అందజేశారు,ఈ సందర్భంగా ఎంపీడీఓ రమాదేవి,తహసిల్దార్ పున్నంచందర్ మాట్లాడుతూ ఆడపిల్లల పుడితే అదృష్టంగా భావించాలని,సమాజంలో మంచిగా పెంచి విద్యావంతురాలిగా తీర్చిదిద్దాలన్నారు, ప్రస్తుత సమాజంలో మహిళలు ఏ విధంగా ముందుకు దూసుకుపోతున్నారో వారికి తెలియజేశారు,ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ మైథిలి,హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత,మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, గ్రామ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, ఏఎన్ఎంలు సరస్వతి, ఆశ లీలాకుమారి, అంగన్వాడీ టీచర్లు రమాదేవి నాగమణి శిరీష,రత్నకుమారి,ఆయాలు ఉన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి పనితీరు పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి



**పెనుబల్లి, ఏప్రిల్ 9: మహా:** మండల పరిధిలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సందర్శించారు. వైద్యుల హాజరు,రోగుల వివరాలు నమోదు పుస్తకాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు నిర్వహించే రక్త పరీక్ష, ఎక్సరే, ఈ.సీ.జీ ప్రయోగశాలలను ఎమ్మెల్యే సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ తో సహా ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ సభ్యులతో సమావేశమయ్యారు. దీనిలో భాగంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు సమస్యలతో కూడిన వినతులు అందజేశారు. వైద్యుల కొరత, ఆధునిక వైద్య పరికరాలు, డయాలసిస్ సెంటర్ నిర్మాణం, ఆస్పత్రి ఆవరణ చుట్టూ ప్రహరీ గోడ,వాటర్ ట్యాంక్ నిర్మాణం, సోలార్ లైట్లు, సెక్యూరిటీ సిబ్బంది నియామకాన్ని సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రతాప్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బుక్క కృష్ణవేణి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి ఏ.ఎం.సి చైర్మన్ దోమ ఆనంద్, పెనుబల్లి వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పాల్గొన్నారు.

## కూసుమంచిలో జై బాపు జై భీమ్ ర్యాలీ




**కూసుమంచి, మార్చి 9, మహా:** కూసుమంచి మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరై ర్యాలీని ప్రారంభించారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కూసుమంచి చౌరస్తా వరకు జై భీమ్, జై బాపు,జై సంవిధాన్ అను పేరుతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అంబేద్కర్ ను అవమానిస్తుందని, దేశంలోనే విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ,సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ లను బిజెపి, ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మట్టె గురవయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి సభను విజయవంతం చేయండి.



**కామేపల్లి - మహా:** వరంగల్ జిల్లాలో ఈ నెల యిరవైఏడు తేదీన జరగబోయే గులాబీ వత్సరోత్సవ సభను విజయవంతం చేయాలని ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఉత్సవ సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సభకు బయలుదేరేముందు ప్రతి గ్రామంలో గులాబీ జెండాను ఎగురవేసిన అనంతరం క్రమబద్ధంగా ప్రయాణాన్ని ప్రారంభించాలని సూచించారు. ఎల్కతుర్తి సభకు హాజరయ్యే నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని మండల స్థాయి నాయకులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి గౌరవనీయులు అంతోటి అచ్చయ్య, మల్లెపాటి శ్రీనివాసరావు, వడియాల కృష్ణారెడ్డి, నునవత్ సూర్య, అజ్మీరా రాజు, బత్తుల పుల్లయ్య, గంపెనపల్లి అనంతరాములు, తాటిపల్లి నరసింహారావు, గుజ్జర్లపూడి సత్యం, చల్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 41.50 లక్షల గంజాయి ధ్వంసం

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లాలో నిషేధిత మత్తుపదార్థాలపై ఎక్సైజ్ శాఖ కఠినంగా వ్యవహరిస్తోంది. ఇటీవల జిల్లాలోని ఐదు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 83 కిలోల గంజాయిని బుధవారం నాడు అధికారుల సమక్షంలో ధ్వంసం చేశారు. ఈ కాల్చివేత ఖమ్మం, ఖమ్మం 2, సత్తుపల్లి, మధిర, నేలకొండపల్లి ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 32 కేసులకు సంబంధించిన మత్తుపదార్థాలపై జరిగింది. ఖమ్మం డిప్యూటీ కమిషనర్ (ఎక్సైజ్) శ్రీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు డిస్పోజల్ అధికారుల పర్యవేక్షణలో ఈ చర్యలు తీసుకున్నా ఈ చర్యలో భాగంగా తల్లాడ మండలంలోని గోపాల్‌పేట గ్రామ సమీపంలో ప్రభుత్వం అంగీకరించిన ఏడబ్ల్యూఎం ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో గంజాయిని సురక్షితంగా కాల్చి నాశనం చేశారు. అధికారుల అంచనాల ప్రకారం కాల్చివేసిన గంజాయి విలువ సుమారు రూ. 41.50 లక్షలుగా ఉంటుంది.



# 6 ఇళ్లలో వరుస చోరీలు

## మంకి కాప్స్ తో ముగ్గురు వ్యక్తులు సింగరేణి క్వార్టర్స్ చోరీ

మంకి కాప్స్ తో ముగ్గురు వ్యక్తులు సింగరేణి క్వార్టర్స్ చోరీ



**సత్తుపల్లి - మహా:** ఏకకాలంలో ఆరు ఇళ్లలో చోరీ జరిగిన సంఘటన బుధవారం పట్టణంలో కలకలం రేపింది. మంగళవారం అర్ధరాత్రి సింగరేణి క్వార్టర్స్ (పి వి ఎన్ రావు సెంటినరీ కాలనీ) కాంపౌండ్ వాల్ వెనుక నుంచి దూకి లోనికి ప్రవేశించిన ముగ్గురు వ్యక్తులు ముఖం కనిపించకుండా మంకీ క్యాప్ లు ధరించి వరుసగా 6 ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. క్వార్టర్స్ లో నివాసం ఉండే వారి ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు బుధవారం సంఘటనా స్థలానికి చేరుకుని సి సి కెమెరాలు పరిశీలించారు. ఏసిపి ఏ రఘు తో పాటు ఖమ్మం నుంచి క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్ ను రప్పించి చోరీకి పాల్పడిన హంతకుల వేలిముద్రలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తాళం వేసి ఉన్న 6 ఇళ్లను టార్గెట్ చేసుకొని తాళాలు పగలగొట్టి లోపలకు ప్రవేశించి భారీ చోరీకి పాల్పడ్డారు. జి రాజశేఖర్ అనే వ్యక్తి క్వార్టర్స్ లో 400 గ్రాముల బంగారం 100 గ్రాముల వెండి, సుకురు అనే మరో ఉద్యోగి ఫ్లాట్ లో రూ.1లక్ష నగదు, సుందరం ఇంట్లో 100 గ్రాముల గోల్డ్, పొట్టి కిరణ్ ఫ్లాట్ లో 60 గ్రాముల గోల్డ్, 100 గ్రాముల వెండి, విజయ్ కుమార్ ఫ్లాట్ లో 20. గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి పోయినట్లు వారు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మరో ఫ్లాట్ రామ స్వామికి చెందిన ఫ్లాట్ లోకి ప్రవేశించగా అక్కడ ఏమీ లభించకపోవడంతో ఫ్లాట్లు వస్తువులన్నీ చిందరవందరగా చేసి దొరికిన సొత్తు తో పరారయ్యారు. ఈ చోరీ లో సుమారు రూ.49.20 లక్షల విలువ గల 600 గ్రాముల బంగారం, రూ.60 వేల విలువ గల వెండి, రూ.2 లక్షల నగదు చోరీకి గురి అయినట్లు గుర్తించారు. ఏసిపి రఘు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు దర్యాప్తును ప్రారంభించినట్లు ఎస్ ఐ రఘు తెలిపారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

**ఖమ్మం, ఏప్రిల్- 09, మహా:** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిప్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.





## ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించడమే

# ప్రభుత్వం లక్ష్యం

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం,మహా:** మండలం ఆనందపురం గ్రామంలోని ఆరవ నెంబర్ రేషన్ షాప్ నందు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో అశ్వాపురం ఎమ్మార్వో స్వర్ణలత, శివ కుమార్, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## పోలీసు జాగిలం యామి మృతి



**ఖమ్మం - మహా:** పోలీస్ శాఖలో 9 ఏళ్లుగా పోలీస్ శాఖకు విశేష సేవలందించిన పోలీసు జాగిలం యామి (ఫిమేల్ డాగ్) అనారోగ్యంతో మృతి చెందడంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు పోలీస్ అధికారులు అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు...పలికారు. ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో లబ్రాడార్ రిట్రీవర్ సంతతికి చెందిన తొమ్మిది ఏళ్ల యామి (జాగిలం) బుధవారం ఉదయం చనిపోగా.. పోలీస్ అధికారులు,జాగిలం హ్యాండ్లర్ సురేష్ తో కలిసి ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఏసిపి నర్సయ్య జాగిలంపై పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు. వీఐపీలు, వీవీఐపీలు సందర్శించినప్పుడు స్నిపర్, బాంబులు, మందుపాత్రలు గుర్తించడంలో జాగిలం యామి చాకచక్యంగా వ్యవహరించదని గుర్తుచేశారు. 2016లో యామి తన హ్యాండ్లర్ సురేష్ తో పాటు ఎనిమిది నెలల పాటు ప్రత్యేకంగా ఐఐటీప మెయినాబాద్‌లో ట్రెయినింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకొని జిల్లాకు వచ్చిందని, అప్పటి నుంచి సేవలందించిందని కొనియాడారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు కామరాజు, శ్రీశైలం, సురేష్,అప్పలనాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం



**కూసుమంచి, ఏప్రిల్ 9, మహా:** వాసవి క్లబ్బులు ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు వరుసలో ఉంటాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ ఆఫీసర్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాసవి యూత్ క్లబ్ నకరికంటి జనార్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం చూపించుకునేందుకు వచ్చే మండల ప్రజల దాహాన్ని తీర్చడానికి వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. చలివేంద్రం నిర్వహణలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొత్తూరు కిషోర్, రీజియన్ చైర్ పర్సన్ కొత్త రమేష్, డిస్టిక్ ఇంచార్జ్ ఆఫీసర్ అర్వపల్లి రామక్రిష్ణ, రీజియన్ సెక్రటరీ బోనగిరి యుగంధర్, జోర్ చైర్ పర్సన్ కందిబండ వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ పెద్దలు అర్వపల్లి సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షులు నకరికంటి జనార్ధన్, కార్యదర్శి బౌవిరిశెట్టి పూర్ణచంద్రరావు, కోశాధికారి గుడిపాటి రామ్మూర్తి, వైద్యాధికారి సాయికుమార్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ ప్రారంభం



**కామేపల్లి ఏప్రిల్ 9 మహా :** మండల పరిధిలోని పున్నెకల్లు గ్రామంలో బుధవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా క్రికెట్ క్రీడా పోటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ప్రారంభించారు,అనంతరం క్రీడా జట్లను క్రీడాకారులను పరిచయం చేసుకొన్నారు, అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో క్రీడాకారులను, క్రీడ అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి లో నిర్వహిస్తున్న%శీ%దుకు సంతోషం వ్యక్తం చేశారు, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దృఢత్వం కలుగుతుందని, అనేక స్నేహపూర్వక పరిచయాలు పెరుగుతాయని అన్నారు,క్రీడాకారులు ఉన్నత స్థాయిలో ఎదగాలంటే, గ్రామీణ క్రీడలే పునాదులని ఈ సందర్భంగా పేర్కొన్నారు, ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా, ప్రశాంత వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించుకోవాలని, యూత్ కమిటీ వారికి సూచించారు ఈ కార్యక్రమంలో కామేపల్లిసొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జలపూడి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి పొట్ల శ్రీకాంత్ , అపన పిచ్చయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెల వసంతరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్, మాజీ వార్డ్ మెంబర్ శిలాసాగర్పు నాగేశ్వరరావు, గంగారపు భాను, దండుగుల నాగయ్య పాల్గొన్నారు

## అటవీ సిబ్బంది అదుపులో ముగ్గురు అనుమానితులు

అశ్వారావుపేట, ఏప్రిల్ 9, మహా: కవడిగుండ్ల కట్లం బేస్ క్యాంప్‌కు సమీపంలో గుబ్బల మంగమ్మతల్లీ గుడి వద్ద గస్తీ నిర్వహిస్తున్న అటవీ సిబ్బందికి ముగ్గురు అనుమానితులు రెండు నాటు తుపాకులతో కనిపించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో వారు ఏలూరు జిల్లా, బుట్టాయగూడెం మండలం, కామవరం గ్రామానికి చెందినవారని గుర్తించారు. అడవిలో జంతువుల వేట కోసం ఈ ప్రాంతానికి వచ్చారని వారు అంగీకరించారు. అనంతరం వారిని అశ్వారావుపేట రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, న్యాయస్థానానికి హాజరు పరచనున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.



# కళ్యాణ లక్ష్మి- షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం,మహా:** అశ్వాపురం మండలం ఆనందపురం గ్రామంలో ఏర్పాటుచేసిన అశ్వాపురం మండలానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు రూ,44,05104, ల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. కార్యక్రమంలో అశ్వాపురం ఎమ్మార్వో స్వర్ణ , అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు

## సింగరేణి జేవిఆర్ ఓసి జేవిఆర్ సిహెచ్‌పిలను తనిఖీ

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 09 (మహా):** డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణ రావు బుధవారం కొత్తగూడెం ఏరియాలోని జేవిఆర్ ఓసి, జేవిఆర్ సిహెచ్‌పిని తనిఖీ చేసి, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మరియు కోల్ రిసీవింగ్ కాంప్లెక్స్ వద్ద డంపర్స్ నుండి బొగ్గు అన్లోడింగ్ చేస్తున్నప్పుడు దుమ్ము, ధూళి లేవకుండా బొగ్గు డంపర్స్ లో నింపుతున్నప్పుడే తడపాలని తద్వారా అన్లోడ్ చేస్తున్నప్పుడు దుమ్ము ధూళి లేవకుండా ఉంటదని తెలియజేశారు, ప్రైమరీ కోల్ క్రషర్ ఏరియాను తనిఖీ చేయడం జరిగింది మరియు జె.వి.ఆర్ సిహెచ్‌పి లోని డిశ్చార్జ్ పాయింట్లను, సైలో బంకర్ ను తనిఖీ చేసి అక్కడనుండి దుమ్ము ధూళి నీ రాకుండా ఎలా అరికట్టాలో సంబంధిత అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం (సి.హెచ్.పి) తిరుమలరావు, ఎస్ ఓ టు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) కె.వి. రావు, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, జెవిఆర్ సి.హెచ్.పి ఇంచార్జ్ కే.సోమశేఖర్, జేవిఆర్ఓసి ప్రాజెక్ట్ ఇంజనీర్ డి. శ్రీనివాసరావు, మేనేజర్ జే.వి.ఆర్. ఓసి రాజేశ్వరరావు, డీజీఎం(ఏరియా వర్క్ షాప్) టి. శ్రీకాంత్, డిజిఎం (ఫారెస్ట్) హరి నారాయణ, ఎస్ఈ (సి.హెచ్.పి) కార్పొరేట్ కేశవ రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యు.అభిలాష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నేషనల్ హైవే పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి



**ఖమ్మం, ఏప్రిల్- 09, మహా:** నేషనల్ హైవే పనులు ఎలాంటి అడ్డంకులు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి నేషనల్ హైవే, మున్నేరు రిటైనింగ్ వాల్, కిష్టారం గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ హైవే ప్రాజెక్టుల పూర్తికి కావాల్సిన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల వారిగా సమస్యలు, పెండింగ్ భూసేకరణ, పనుల అడ్డగింత ఎక్కడైనా జరుగుతున్నది అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ జరిగిన చోట పంటలు ఉంటే, పంట కోతల వరకు అగాలన్నారు. ఆర్బిటిషన్ పెట్టి, సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యా భర్తలకు గాయాలు

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 9 (మహా):** జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామం వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఖమ్మం వైపు నుండి వస్తున్న కారు ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేయబోయి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కరివారిగూడెం గ్రామానికి చెందిన భార్యాభర్తలు గుగులోత్ కోటియా, లక్ష్మీ దంపతులకు గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న అనంతరం కారు అదుపుతప్పి కొమ్ముగూడెం గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయ ప్రహరీని ఢీకొని ఆగిపోయింది. దీంతో ఆలయ ప్రహరీ ధ్వంసం అయింది. గాయాల పాలైన భార్యాభర్తలు ఇరువురిని స్థానికులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కరివారిగూడెం గ్రామానికి చెందిన భార్య భర్తలు కొత్తగూడెం పట్టణంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం తెలుసుకున్న జూలూరుపాడు పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని జరిగిన ప్రమాదంపై విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఆత్మీయ కానుక ఆడపిల్ల

## ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుట్టడం అదృష్టం

అమ్మాయిలను బాగా చదివించాలి

సన్నబియ్యం లబ్ధిదారులైన అమ్మాయి తల్లిదండ్రులతో కలిసి భోజనం

శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, ఏప్రిల్ -09 ,మహా:** ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్ల పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణం సారధి నగర్ లోని మౌనిక - సురేష్ దంపతులకు 2025, మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బట్టలు, సర్టిఫికెట్ అందించి తల్లిదండ్రులను, అత్తమామలు ఆరూరి మంగమ్మ, ఆరూరి నరసింహాలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల అని, ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా అదృష్టంగా భావించి అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు. ఇంటిలో అమ్మాయిలు ఉంటే ఇల్లు కళ కళ లాడుతుందని, ప్రతి ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి గొప్ప పేరు తీసుకుని వస్తుందని అన్నారు.మౌనిక - సురేష్ దంపతుల కోరిక మేరకు పెద్ద పాప రితికకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం అందిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ రవి కుమార్, సిడీపీఓ వీరభద్రమ్మ, అధికారులు పాల్గొన్నారు.

## ట్రైన్ కింద పడి వ్యక్తి మృతి



**బోనకల్, మహా:** కుటుంబ కలహాలతో ట్రైన్ కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది, వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన షేక్ నాగూర్ భాష(31) తండ్రి యాకూబ్,తనకున్న వ్యక్తిగత సమస్యలు కారణంగా బుధవారం ఉదయం 6:30 గంటల సమయంలో మోటమర్రి మరియు మధిర రైల్వే స్టేషన్ల మధ్యన కెయంనం .528/22-24 దిగువకు వెళ్తున్న గుర్తుతెలియని ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకోవడంతో బాడీ రెండు భాగాలుగా తెగిపడింది,స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న మధిర రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి,బోనకల్ పోలీసుల సహాయంతో దర్యాప్తు చేపట్టారు,మృతుడి శవాన్ని రైలు పట్టాల నుండి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి ఆర్కే ఫౌండేషన్ డాక్టర్ దోర్నాల రామకృష్ణ మునుగోటి నరసింహారావుల సహాయంతో అక్కడి నుంచి తరలించారు.

## 19 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నాం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 9 మహా :** పంచాయతీ వర్కర్స్ ఎంపీడీఓ యం.యర్రయ్య కు బుధవారం సమ్మె నోటీసు ను అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రహిముతుల్లా మాట్లాడారు.... ప్రభుత్వం పంచాయతీ వర్కర్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం తీరు మారకుంటే ఈ నెల 19 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు హెచ్చరించారు. మల్టీఫర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీసం వేతనాలు రూ.18, వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీటు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వాచేపల్లి అనిత, నాగరాజు, షేక్ సైదులు, వీరబాబు, పి.బాబు చంద్రయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి




**ఖమ్మం - మహా:** మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వసతులు, వైద్య కళాశాల లో సౌకర్యాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సౌకర్యాల మెరుగుపర్చుటకు చర్యలు చేపట్టాలన్నారు. టాయిలెట్ల మరమ్మత్తులు, అవసరమైన క్రొత్త తాయిలెట్ల నిర్మాణంనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విభాగాల వారిగా కావాల్సిన సౌకర్యాల నివేదిక ఇవ్వాలన్నారు. ఓపి గదులు చిన్నవిగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉన్నట్లు, సరిపోవు విధంగా ప్రత్యామ్నాయ గదులు చూడాలన్నారు. మరో అంతస్తు, లిఫ్ట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

## ఉచిత కంటి పరీక్షల శిబిరం



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 09 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారి రెహమాన్ సూచనలతో కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది మరియు వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కొరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్, 2టౌన్ సీఐ రమేష్, 3టౌన్ సీఐ శివప్రసాద్,జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి,ఆర్ఐలు సుధాకర్, కృష్ణారావు, నరసింహారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో వంద పడకల హాస్పిటల్‌ను వెంటనే ప్రారంభించాలి



**మధిర ఏప్రిల్ 9 మహా:** నూతనంగా నిర్మించిన వంద పడకల ప్రభుత్వహాస్పిటల్ ను ప్రారంభించాలని పూర్తయి ప్రారంభానికి నోచుకోని వంద పడకల హాస్పటల్ ఎదుట పట్టణ బీజేపీ అధ్యక్షులు శివరాజు సుమంత్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు నిరసన తెలియజేసారు .ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజలు అన్నీ సదుపాయాలతో మెరుగైన వైద్యం కోసం ఎదురు చూస్తున్నారని, వైద్యం కోసం అన్నీ విభాగల్లో సిబ్బందిని నియమించి ప్రజలకు సౌకర్యంగా ఏర్పాటు చెయ్యాలని అన్నారు. అత్యవసరా పరిస్థితిలో ఖమ్మం వెళ్లవలిసి వస్తున్నది అని ప్రారంభానికి అన్నీ సదుపాయాలు వెంటనే ఏర్పాటు చెయ్యాలని అన్నారు. పూర్తయి నెలలు గడిచిన ఇంత వరకు ప్రారంభానికి నోచుకోకపోవటం విడ్డురంగా ఉందన్నారు. ప్రజలకు ఇంత అవసరం ఉన్నా మన ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఎందుకు చొరవ తీసుకోవటం లేదో ప్రజకు అర్థం కావటం లేదు అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, మండల అధ్యక్షులు గుండా శేఖర్ రెడ్డి,పాపట్ల రమేష్, సీనియర్ బీజేపీ నాయకులు గడ్డం శ్రీహరి, జిల్లా నాయకులు అనగాని రామారావు, కోరిపల్లి శ్రీను, బాడిశా అర్జునరావు, గరిడేపల్లి వేణు, దినకర్, గోపి, రమేష్, జిల్లేపల్లి చంటి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దు

**బోనకల్,మహా:** మండల కేంద్రంలోని కలకోట వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాయన్నపేట గ్రామంలో సంఘం ఛైర్మన్, ఆత్మ కమిటీ ఛైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కర్నాటి రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఏ-గ్రేడ్ ధాన్యం ధర రూ.2320, సీ-గ్రేడ్ రూ.2300 చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగసాయి,సహకార సంఘం డైరెక్టర్లు,రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ సాయి మోహన్‌ను సన్మానించిన
# మాజీ ఎమ్మెల్యే రేగా



**మణుగూరు, మహా:** మణుగూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మార్తి సాయి మోహన్ యాదవ్(జనరల్ మెడిసిన్) ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి , శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ వైద్యులు గా నియమితులైన డాక్టర్ మార్తి సాయి మోహన్ యాదవ్ పేద ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్, నూకారపు రమేష్ ,ముత్యం బాబు, వట్టం రాంబాబు, అడప అప్పారావు ,యాదగిరి గౌడ్ ,ఆవుల నర్సింహారావు, ముద్దంగుల కృష్ణ ,అక్కి నరసింహారావు ,జావీద్ పాషా పాకాల రమాదేవి మండల పట్టణ నాయకులు
కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్‌దే

## బీజేపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ముక్తకంఠంతో ఖండిద్దాం..

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి







**కూసుమంచి , ఏప్రిల్ 9, మహా:** భారతదేశంలో ప్రజలందరికి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, అలాంటి కాంగ్రెస్ పార్టీ పై, సీనియర్ నాయకులపై బీజేపీ నాయకులు అసత్యప్రచారం చేస్తున్నారని, ఇలాంటి దుష్ప్రచారాన్ని యావత్తు పార్టీ శ్రేణులందరు ముక్తకంఠంతో ఖండించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి, మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం, అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు, గ్రామ స్థాయి బ్లాక్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని, అలాంటి పరిస్థితుల్లో మనం దరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. జై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని, ఈ సందర్భంగా తెలియజేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంబంధిత సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయం నుండి కూసుమంచి మండల కేంద్ర కూడలిలో గల డాక్టర్ బి. ఆర్ అంబెడ్కర్,దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారి విగ్రహాలకు పులామాల వేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్టే గురవయ్య, టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హఫీజ్ ఉద్దీన్, జొన్నలగడ్డ రవికుమార్, మంకెన వాసు, మాదాసు ఉపేంద్ర రావు, పెండ్ర అంజయ్య, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, బెల్లంకొండ శరత్, వడిత్య సెట్రం నాయక్, భూక్యా సురేష్ నాయక్, కేశవ రెడ్డి, బారీ వీరభద్రం, గుండా భూపాల్ రెడ్డి, బండారుపల్లి శ్రీనివాసరావు, బెల్లి శ్రీశైలం, అర్వపల్లి జనార్ధన్, విష్ణు పాల్గొన్నారు.

## పాలకులు మారిన బతుకులు మారలే



**మహా భద్రాచలం:** పరిపాలించే పాలకులు మారిన ప్రజల బ్రతుకుల్లో మార్పు రాలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా భద్రాచలం పట్టణం 20వ వార్డు ఎమ్మెల్యే కాలనీలో జరిగిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పది ఏండ్లు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ప్రజల బ్రతుకుల్లో మార్పు రాలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కొత్త పింఛన్లు మంజూరు కాలేదని ఇంటింటి సర్వే సందర్భంగా ప్రజలు సర్వే బృందం దృష్టికి తీసుకువచ్చారన్నారు . ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని, గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేసిందని అదే బాటలో ఈ ప్రభుత్వం నడుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి డి కనక శ్రీ శాఖ కార్యదర్శిలు కాకా రమణ, జి నాగలక్ష్మి సభ్యులు మంగమ్మ,చుక్కమ్మ, చోటిమా రాధ,హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 9 మహా :** యాదవులు, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు ఐలేష్ యాదవ్ అన్నారు. మండల కేంద్రం లో బుధవారం జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడారు...రాష్ట్రంలో అత్యధికంగా జనాభా ఉన్నప్పటికీ అనుకున్న స్థాయిలో అభివృద్ధి కాలేకపోతున్నారని అన్నారు. రాజకీయంగా, సామాజికంగా వెనకబడి ఉన్నారని అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు..వార్డు నుంచి సీఎం వరకు యాదవులు ఎదగాలని అందుకు క్షేత్ర స్థాయి నుంచి ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు లిక్కి హనుమంతరావు, చెన్నబోయిన మల్లయ్య యాదవ్, మారుతి శ్రీను, తెల్లగొర్ల లింగస్వామి, రమేష్ యాదవ్, వెంకయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్ లాల్బీకి ఆర్థిక సహాయం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 9 మహా:** సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల లో స్కావెంజర్ గా పని చేస్తున్న లాల్బీ ఇటీవల రోడ్డు ప్రమాదం కు గురైంది. ఈ మేరకు టీపీటీఎఫ్ కమిటి ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందించారు. స్థానిక పాఠశాలలో కమిటీ ప్రతినిధులు బాధితురాలి కుటుంబ సభ్యులకు రూ.15,500 నగదు ను మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు చేతుల మీదుగా అందించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు, మండల ప్రధాన కార్యదర్శి రామారావు, గోవిందరావు, భాగ్యలక్ష్మి, చీనా, నాగేశ్వరరావు, వీరబాబు, సుజాత, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు ఫణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుట్టటం వరం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 9 మహా:** ఆడ పిల్ల పుట్టటం వరంలాంటిదని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు పేర్కొన్నారు. మండలం లోని సుర్దేపల్లి లో ఆడ పిల్ల పుట్టిన ఇంటికి బుధవారం వెళ్లి చిన్నారి ని. ఆశ్వీరదించారు. పండుగ వాతావారణం మధ్యలో తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఆడ పిల్ల పుట్టిన దగ్గర నుంచి వారికి సరైనా అవగాహన కల్పిస్తే...అన్ని రంగాలలో ముందు వరసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మాదిగల హక్కుల కోసం రాజీలేని పోరు

**సింగరేణి విస్తరణ కు సహకరిస్తాం.. చొప్పదండి దుర్గా ప్రసాద్**

**మణుగూరు, మహా :** సింగరేణి వ్యాప్తంగా జాతీయ సంఘాల నుండి బీసీ సంఘాల వరకు మరియు ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ల వరకు సంపూర్ణ మద్దతుతో పాటు అపూర్వ సంఘీభావం సింగరేణి వ్యాప్తంగా తమ అసోసియేషన్ కు లభిస్తున్నాయని సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గ ప్రసాద్ అన్నారు. సింగరేణిలో అంటరానితనములో తీవ్ర అసమానతలకు గురైన ఉద్యోగులు ఎవరంటే మాదిగ లేన అన్నారు. వర్గీకరణ పుణ్యమా అంటూ తమకు తగిన గుర్తింపు ప్రాతినిధ్యం సింగరేణిలో రాబోవడం తమ మాతృ సంస్థ అయిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పుణ్యమేనని దుర్గా ప్రసాద్ వెల్లడించారు. సింగరేణిలో కలిసొచ్చే వివిధ సామాజిక సంఘాలతో తమ అసోసియేషన్ సంఘీభావం ప్రకటిస్తూనే రాజ్యాంగపరమైన హక్కుల కొరకు రానున్న రోజుల్లో రాజీలేని పోరాటాలకు వెనకాడబోమని అదే సమయంలో సింగరేణి అభివృద్ధికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూనే కొత్త ప్రాజెక్టులతో విస్తరించడానికి తమ సంఘం అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తో రానున్న రోజుల్లో సమావేశం నిర్వహించి కార్యచరణను తెలుపగలమని వివరించారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి

- ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు
- వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం - మహా:** మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వసతులు, వైద్య కళాశాల లో సౌకర్యాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సౌకర్యాల మెరుగుపర్చుటకు చర్యలు చేపట్టాలన్నారు. టాయిలెట్ల మరమ్మత్తులు, అవసరమైన క్రొత్త తాయిలెట్ల నిర్మాణంనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విభాగాల వారిగా కావాల్సిన సౌకర్యాల నివేదిక ఇవ్వాలన్నారు. ఓపి గదులు చిన్నవిగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉన్నట్లు, సరిపోవు విధంగా ప్రత్యామ్నాయ గదులు చూడాలన్నారు. మరో అంతస్తు, లిఫ్ట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

# సమాజంలో విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుంది

**ఖమ్మం ఏప్రిల్ -09,మహా:** విద్య తోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపుతో పాటు మనకు అస్తిత్వం లభిస్తుందని, భవిష్యత్తులో బంగారు బాటకు చదువు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం డా. బీఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. విద్యార్థినిలు ప్రదర్శించిన ప్రదర్శనలు కలెక్టర్ తో పాటు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం మనకు అందుతున్న అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ బాలికలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధన కోసం ప్రణాళికా బద్ధంగా శ్రమించాలని, మనం ఎటువంటి పరిస్థితుల నుంచి వచ్చిన ఉన్న సదుపాయాలు, విద్యను వినియోగించి గొప్ప విజయాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు.





